ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 3-2-2026 పేజీలు : 10

వరంగల్, ఫిబ్రవరి 2

మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఉపసంహారణలకు మంగళవారంతో గడువు ముగియనుండడంతో బుజ్జగింపులు, బేరసారాలు జోరందుకున్నాయి. రెండు మున్సిపాలిటీల్లో అభ్యర్థుల ఫైనల్ లెక్క మంగళవారం తేలనుంది. గెలుపు ఆకాంక్షతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి టికెట్లు లభిస్తాయనే నమ్మకంతో నామినేషన్లు వేశారు. మరోవైపు స్వతంత్రులను తమకు మద్దతుగా ఉపసంహరించుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అదే బాటలో అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల్లో ఉపసంహరులపై దృష్టి సారించడమే కాకుండా భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల కింద దాదాపు రూ 20 లక్షల నుంచి 50 లక్షల వరకు ఖర్చు చేయడానికి సిద్ధమయ్యారు. తాము ఖర్చు పెట్టే డబ్బులు ఏకగ్రీవాలకు ముందుకొచ్చే వారికి ఇవ్వడానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్, బీజేపీలు అభ్యర్థుల జాబితాలను మాత్రం వెల్లడి చేయలేదు. నేరుగా బీఫాంలనే అందించడానికి నిర్ణయించారు. దీంతో నామినేషన్ వేసి బీఫాంలో కోసం చూస్తున్న అభ్యర్థుల్లో టెన్షన్ పట్టుకుంది.

# కొన్ని గంటల్లో ఫైనల్..



- నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు
- రసవత్తరంగా మున్సి 'పోల్స్'

## కేటీఆర్ నీ దురహంకారం తగ్గించుకో



- మేడారం జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం
- మీడియా సమావేశంలో ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
కేటీఆర్ నీ దురహంకారం తగ్గించుకోవాలని,మేడారం జాతర ప్రతిష్టను దెబ్బ తీయాలనే కుట్రలు సహించమని ప్రతిపక్షాలపై మంత్రి సీతక్క నిప్పులు చెరిగారు.ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర ప్రతిష్టను

మిగతా 5లో...

## పన్ను బకాయిల వసూళ్ల పై దృష్టి సారించండి

- బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్
- టిపిబిఓలు చైన్ మెన్ లకు బిల్డ్ నౌలో శిక్షణ ఇవ్వాలి
- ప్రతి రోజు రూ.50 లక్షల పన్ను వసూళ్లు చేపట్టాలి




7

# భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**-30 వార్డుల్లో గెలుపుకొరకు కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలి**

**- సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలి**

**-18, 19, 30 వార్డుల అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రచారం**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 2.**
భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో సీపీఐ, సీపీఐ(యం)పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 30 వార్డులు ఎల్బీ నగర్, రెడ్డి కాలనీ, బానోత్ వీధి, సత్తార్ నగర్ కాలనీలల్లో సీపీఐ , సీపీఐ(యం)పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు మరియు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, అందుకు కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తోందని తెలిపారు. భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ఇప్పటికే చేపట్టిన పలు కార్యక్రమాలను కొనసాగిస్తూ, మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు అత్యంత అవసరమని అన్నారు. ప్రజలకు మెరుగైన తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, పేదల



సంక్షేమం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసినట్లయితే భూపాలపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన పదేళ్లు పాలించిన వాళ్లకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలకు సరైన నిధులు కేటాయించకపోవడం, అభివృద్ధి పనులను పూర్తిగా విస్మరించడం జరిగిందన్నారు. ఎన్నికలు వస్తే హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని గాలికి వదిలేయడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని పార్టీకి ఇప్పుడు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, మున్సిపాలిటీలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ మోసపూరిత రాజకీయాలను గుర్తించి, అభివృద్ధి మరియు సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

# అంగరంగ వైభోగంగా
# సన్నూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**రాయపర్తి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సన్నూరు గ్రామ శివారు వెంకటేశ్వర పల్లి గ్రామంలో ని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగాఆలయ పూజారులు రంగాచార్యులు రామకృష్ణమాచార్యులు రమణాచార్యులు శ్రీనివాసచార్యులు శ్రీధరాచార్యులు ఆలయం లో పూజా అధికారలు నిర్వహించారు. ఆనంతరం నిత్యాభిషేకం ,బలిహరణం, పల్లకి సేవ, నిత్యాగ్నేహోత్రం, కళ్యాణం వేదమంత్రోత్సవాల మధ్య నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరపాటి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక వాహనాలతో స్వామివారికి ఊరేగింపు నిర్వహించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**18.వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి గ్యాదంగి తిరుపతి**



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2.** భూపాలపల్లి మున్సిపాలిటీలోని 18 వార్డు ఎల్బీనగర్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి గ్యాదంగి తిరుపతి ఎన్నికల ప్రచారంలో ముందున్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానంటూ, వార్డు అభివృద్ధి ఎజెండా గా ముందుకు వెళ్తానన్నారు. తిరుపతి విద్యావంతుడు కావడంతో ప్రజల నుంచి ఆయనకు మద్దతు లభిస్తుంది. పార్టీ బలం ప్రజల ఆశీర్వాదంతో గెలుపు వరిస్తుందని అభిప్రాయం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. 18 వ వార్డులో బి.ఆర్.ఎస్ శ్రేణులు నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండడంతో తిరుపతి గెలుపు ఖాయమనే ధీమా వ్యక్తం అవుతుంది. ఈ కార్యక్రమంలో 18వ వార్డు అధ్యక్షులు ఓజ్జగట్టయ్య, కార్యదర్శి కంచు రాజేందర్, నాయకులు మొగిలిరాజు, రాయమల్లు, రజిత, సమంత ,రమాదేవి ,గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రామారావు

**నందిగామ రేలకుంట జంట గ్రామాల నూతన కార్యవర్గం ఎన్నిక**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 2( ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నందిగామ, రేలకుంట జంట గ్రామాల ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం పనిచేసే 'న్యూ ఆదర్శ ఆటో యూనియన్' నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆటో డ్రైవర్ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో యూనియన్ బలోపేతానికి, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీని ప్రకటించారు. యూనియన్ అధ్యక్షుడిగా మోర్తాల రామారావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు గుగులోతు శంకర్. కోశాధికారి రచ్చ నరేష్. కార్యదర్శి రాచెల్లి దిలీప్. సలహా కార్యదర్శి సిహెచ్ బస్వరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామారావు మాట్లాడుతూ. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తోటి డ్రైవర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ల మధ్య ఐక్యతను పెంపొందించడమే కాకుండా, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఐక్యంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు.



యూనియన్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటూ అందరి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు యాకయ్య, కిషన్, నాగేందర్, సురేష్, అశోక్, రాము, అనిల్, పృధ్వీ రాజు, సుమన్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆశీర్వదించండి సేవకుడిగా పని చేస్తా

**-14వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి భూస శిరీష-రాజు**

**నర్సంపేట ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డ్ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వార్డ్ అభివృద్ధి కోసం సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి భూస శిరీష-రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలు గుర్తుకు వచ్చే నాయకులను నమ్మవద్దని, ప్రజల కష్టసుఖాల్లో



పాలుపంచుకొని ప్రజలకు అండగా ఉండి ప్రజా సమస్యలు తీర్చే వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. తనకు డబ్బుల మీద ఆసక్తి లేదని, ప్రజలకు సేవ చేయాలనేదే తన అభిమతమన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవకుడిగా పని చేస్తానని 14వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.

# జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపిన టిఎన్జీఓస్ నాయకులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరను విజయ వంతమైనందుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకరను టిఎన్జీఓస్ యూనియన్ నాయకులు సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరను విజయ వంతం చేయుటలో జిల్లా కలెక్టర్ దివాకర అవిశ్రాంత కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకరను టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు,జిల్లా కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి ఏ. కుమార స్వామి,ఉపాధ్యక్షుడు టి. ప్రదీప్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏం. చంద్రశేఖర్,స్పోర్ట్స్ సెక్రెటరీ సిహెచ్ భాస్కర్,సిటీ యూనిట్ అధ్యక్షుడు నరేష్ సిటీ యూనిట్ కార్యదర్శివిద్యాసాగర్,శ్రీవాణి,ప్రణయ్,తేజస్విని,ప్రనూష,సుప్రియ , బిందు,అరుణ్ కుమార్, రాజేష్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలి

### టౌన్ ఇన్స్పెక్టర్ ముష్క శ్రీనివాస్

**నర్సంపేట ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**నర్సంపేట సోమవారం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని ఇన్స్పెక్టర్ ముష్క శ్రీనివాస్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గానీ కించపరిచే వాఖ్యలు చేయకూడదని డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నం అయినా చట్టప్రకారం కఠినంగా వ్యవహరించబడుతుందన్నారు ఏదైనా బెల్ట్ షాపులు నడిపినా, మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మినా,అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు తీరని అన్యాయం

### 300 పింఛన్ మోదీ ప్రభుత్వానికి సిగ్గుచేటు

### కార్పొరేట్లకు కోట్లు మాకు కాసులా

### ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు ఆగ్రహం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి):**కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో దివ్యాంగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇది వారిని అవహేళన చేయడమేనని ఎన్పీఆర్డీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది దివ్యాంగుల ఆశలపై కేంద్రం నీళు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2012 నుంచి ఇప్పటివరకు, అంటే దాదాపు 14 ఏళ్లు గడుస్తున్నా 'ఇందిరా గాంధీ జాతీయ దివ్యాంగుల పింఛన్' కేవలం 300 వద్దే ఆగిపోవడం కేంద్ర పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. నేటి కాలంలో ?300లతో కనీసం ఒక పూట భోజనం కూడా రాని పరిస్థితి ఉంటే, నెల మొత్తానికి అదే మొత్తం ఇవ్వడం సిగ్గుచేటు అని ఆయన దుయ్యబట్టారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, దివ్యాంగుల కష్టాలు మోదీ ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. పేర్లు మార్చడమే సంక్షేమమాబడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమ శాఖకు నిధులు పెంచామన్న ప్రభుత్వ వాదన పచ్చి అబద్ధమని రాజు విమర్శించారు. పాత పథకాలకు కొత్త పేర్లు పెట్టడం తప్ప, క్షేత్రస్థాయిలో లబ్ధి చేకూరేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో రావాల్సిన వాటాలకు కేంద్రం భారీగా కోత విధించింది. జనాభాలో గణనీయంగా ఉన్న తమకు బడ్జెట్‌లో 1% నిధులు కూడా కేటాయించకపోవడం వివక్షకు పరాకాష్ట అని పేర్కొన్నారు. వికసిత్ భారత్' అని నినాదాలు ఇస్తున్న ప్రభుత్వం, దివ్యాంగులను మాత్రం 'అంధకార భారత్'లోకి నెట్టేస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రం తన వాటా పింఛన్‌ను తక్షణమే 5,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులను ఏకం చేసి, దిల్లీ పీఠం కదిలేలా పోరాటాన్ని ఉధృతం చేస్తామని అడ్డ రాజు హెచ్చరించారు.



## గూడూరు జి.పి.ఓ మరియు ఇతర సిబ్బందిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 2.** 28.01.2026 రోజున మహాభూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపాలన అధికారి మరియు సిబ్బందిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ భూపాలపల్లి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , తెలంగాణ జి.పి.ఓ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాస్, బందెల జితేందర్, అధ్యక్షులు,జిల్లా జిపిఓ ల సంఘం జయశంకర్ భూపాలపల్లి, ఇనిగాల కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శి,జిపిఓ ల సంఘం జయశంకర్ భూపాలపల్లి మరియు మండల జిపిఓ ల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## కొత్తూరు పాఠశాలలో విద్యార్థులకు పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలుఉచితంగా మందుల పంపిణీ

### ప్రధానోపాధ్యాయులు విరోబ

**రాయపర్తి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు పాఠశాలలో రాయపర్తి ప్రైమరీ హెల్త్ సెంటర్ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను డాక్టర్ హరికృష్ణ పరిశీలించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి విఠోబా మరియు హెల్త్ అసిస్టెంట్ శ్యాంసుందర్ ల్యాబ్ టెక్నీషియన్ అక్కినపల్లి ప్రభాకర్ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తూరు గ్రామ ఏ ఎన్ ఎం హమీద ,ఆశ వర్కర్లు కందికట్ల నర్సమ్మ, గాదే రజిత, రాజు సిఆర్పి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు




పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ నుండి తెలంగాణ ఉద్యమకారుల రాజీనామా

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**నర్సంపేట ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ 1వ వార్డు మాదన్నపేట తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలాగే నర్సంపేట నియోజకవర్గంలోనీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేపడుతున్న అభివృద్ధినీ చూసి ఆకర్షితులై పేద, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే లబ్ది చేకూరుతుందని నమ్మి అధికారం ఉంటేనే మాదన్నపేట గ్రామ అభివృద్ధి సాధ్యమని 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థి గెలుపుకోసం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో మాదన్నపేటగ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు గాదగోని రంజిత్తెలంగాణ ఉద్యమకారులు అంబటి సర్వేశ్వర రాజు గారు, జల్లి ఐలయ్య గారు, అలాగే మారపాక చిరంజీవి,కందికొండ రాజు,గిరబోయిన అనిల్, మారపాక సురేందర్, పోలబోయిన విక్రమ్, కల్వచర్ల విద్యాసాగర్, పుప్పాల



కుమారస్వామి, పెండ్యాల చిరంజీవి,మారపాక నరేందర్, ఎం డి సలీం, హనుమాల ప్రశాంత్, పిట్టల శేషు.బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ బాధ్యులు కార్యకర్తలు మండల నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోరుతున్న యువత

### -21వ వార్డులో కాంగ్రెస్ పార్టీని వీడిన యువకులు

### -శాంతి, సంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం

**నర్సంపేట ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మున్సిపాలిటీ 21వ వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట బిక్షపతి, తోట సదానందం,బత్తుల నాగరాజు, తోట రాకేష్, మడికల శ్రీకాంత్, గుర్రం నరేష్, ఓర్సు కుమార్, ఓర్సు సతీష్, చింతల ప్రసాద్, ఓర్సు రాము, ఓర్సు ముత్తయ్య, మదుదోడ్ల రంజిత్, గుర్రం చింటూ, మడిదొడ్ల వీరన్న, దానం రాజయ్య, ఆకుల కుమారస్వామి, తోట రాజేంద్రప్రసాద్, తోట చినరాజు, తోగరు పెద్దరాజు, ధోని సదానందం, ధోని రంజిత్, ఓర్సు ఇదయ్య, ఓర్సు రాజు, ఓర్సు హరీష్ గార్లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగింది. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్



రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు, పట్టణ పార్టీ కార్యదర్శి, కౌన్సిలర్ అభ్యర్థి, పట్టణ ఉపాధ్యక్షులు,పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వరుసగా రెండవ సారి సోషల్ స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైన ఊకల్ విద్యార్థి

### మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్

**రాయపర్తి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లాలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ యాకుబ్ పుర పాఠశాలలోనిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఊకల్ పాఠశాల విద్యార్థి బి .విష్ణు మూడవ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికయ్యారు. గతంలో ఇదే పాఠశాల నుండి గత సంవత్సరం కూడా స్టేట్ లెవెల్ సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నిక కావడం జరిగింది. పాఠశాల విద్యార్థిని విష్ణును మరియు గైడ్ టీచర్ సంకూరి రాజు ను సోమవారం రాయపర్తి మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షులు



తాటిపాముల రమేష్ మరియు జిల్లాలోని సోషల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లెంకాలపల్లిలో టీజీబీ ఆర్థిక అక్షరాస్యత సదస్సు

### బ్యాంకింగ్ సేవలపై రైతులకు మహిళలకు అవగాహన

**నల్లబెల్లి, ఫిబ్రవరి 2( ప్రజా జ్యోతి ):** రైతులు, మహిళా సంఘాలు బ్యాంకు సేవలపై అవగాహన పెంచుకుని ఆర్థికంగా ఎదగాలని టీజీబీ అధికారులు సూచించారు. సోమవారం మండల పరిధిలోని లెంకాలపల్లిలో బ్యాంకు ఆధ్వర్యంలో 'ఆర్థిక అక్షరాస్యత' కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.పంట రుణాలను ఏడాదిలోపు పునరుద్ధరించుకుంటే కేవలం 7% వడ్డీయే పడుతుందని, కేంద్రం నుండి మరో 3% రాయితీ లభిస్తుందని తెలిపారు. గడువు దాటితే 14% వడ్డీ వసూలు చేస్తామన్నారు.బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.45% వడ్డీ, వృద్ధులకు అదనంగా 0.50% వడ్డీ ఇస్తున్నట్లు వివరించారు. అలాగే బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ. 9,000 వరకు వ్యవసాయ రుణం పొందవచ్చని పేర్కొన్నారు.కేవలం తక్కువ ప్రీమియంతో రూ. 44 లక్షల వరకు ప్రమాద భీమా పొందే అవకాశం ఉందని, పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై వంటి పథకాల్లో



చేరాలని కోరారు.సక్రమంగా వాయిదాలు చెల్లించే మహిళా సంఘాలకు రూ. 20 లక్షల వరకు లింకేజీ రుణాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని, మోసపోతే వెంటనే '1930' నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి, బ్యాంకు ఫీల్డ్ అధికారులు కిరణ్ నాయక్, మహేందర్, క్యాషియర్ భానుమూర్తి, ఉప సర్పంచ్ రఘుపతి గ్రామస్థులు పాల్గొన్నారు.

# లక్షలాది భక్తుల జాతరకు విజయముద్ర

**మంత్రి సీతక్క కి ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ బృందం ఘన సన్మానం**

**మేడారం జాతర నిర్వహణలో చరిత్ర సృష్టించిన మంత్రి సీతక్క అభినందనల వెల్లువ**

**సమ్మక్క సారలమ్మ జాతరను విజయపథంలో నడిపిన మంత్రి సీతక్క**

**రాత్రింబవళ్ళు శ్రమించి మేడారం జాతరను సురక్షితంగా నిర్వహించిన మంత్రి సీతక్క**

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మేడారం జాతర నిర్వహణ**

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** మేడారం జాతర విజయవంతం చేసిన మంత్రి సీతక్కకు సోమవారం ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఽ మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతరను అపూర్వ విజయంగా నిర్వహించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ధనసరి డాక్టర్ సీతక్క కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానం నిర్వహించారు.లక్షలాది భక్తులు తరలివచ్చిన మేడారం జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భద్రత, త్రాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అన్ని విభాగాలను సమన్వయంతో ముందుకు నడిపినందుకు మంత్రి సీతక్క నాయకత్వానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికార వర్గాలు ప్రశంసలు కురిపించారు.జాతర ఏర్పాట్లను మంత్రి సీతక్క స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, రాత్రింబవళ్ళు శ్రమించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం వల్లే మేడారం జాతర ఈ స్థాయిలో విజయవంతమైందని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన



ప్రాంత ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించిన తీరుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, మేడారం జాతరను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా నిర్వహించిన ఘనత మంత్రి సీతక్క కే దక్కుతుందని పేర్కొన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ,సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో, ప్రజల సహకారం,అధికారుల సమన్వయంతోనే ఈ మహాజాతర విజయవంతమైందని తెలిపారు. భవిష్యత్తులో మేడారం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రాయపర్తిలో మండల స్థాయి సీఎం కప్ పోటీలు

**రాయపర్తి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** సీ ఎం కప్ రాయపర్తి మండల స్థాయి క్రీడా పోటీలు ఫిబ్రవరి 6,7 తేదీన వాలీబాల్, కబడ్డీ, యోగా, కోకో, అథ్లెటిక్స్, ఫుట్బాల్ క్రీడాంశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించబడునని రాయపర్తి మండల అభివృద్ధి అధికారి జి. కిషన్ మరియు తహసిల్దార్ శ్రీనివాస్ , మండల విద్యాశాఖ అధికారి వెన్నం శ్రీనివాస్ , రాయపర్తి పాఠశాల హెచ్ఎం గారే కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .క్రీడాకారులు ఆన్లైన్ ధ్రువపత్రం మరియు ఆధార్ కార్డుతో శుక్రవారం ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తికి క్రీడాకారులు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు కొమ్ము శ్రీనివాస్, నాగరాజు, అన్వర్, సమ్మయ్య ,సందీప్,



నరేష్, రమేష్, రామ్మూర్తి, మరియు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి

**నిత్యావసరాలను పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాసరెడ్డి**



**రాయపర్తి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో సోమవారం నిరుపేద కుటుంబలకు చెందిన మాదగాని లచ్చమ్మ, కూరపాటి అంశమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబలను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబ నికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణీ చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద్ ఐత రామచందర్ పిరని వెంకన్న, ఐత రవి, సంకినేని ఎల్లస్వామి, చందు రాముగ్రామ పార్టీ స్థానిక నాయకులు తెరాల యాకయ్య, చిర్ర శ్రీను, కేతం ఎల్లయ్య, తెరాల సదానందం, కూరపాటి ముత్తేయ్య, కేక్కర్ల సదానందం, కనుకుంట్ల కుమార్, స్వామి కొండేటి, లక్ష్మయ్య, మేడి రాము, కొరపాటి మధు, దురుశెట్టి వెంకన్న, కొండేటి లక్ష్మయ్య, రాసల రామ్మూర్తి, కొంద లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయానికి కష్టపడే తత్వాన్ని నేర్పిందే సీతక్క

**సీతక్క భయానికి భయం పుట్టించే తత్వం భయపడే రకం కాదు**

**సీతక్క గన్నుపట్టిన చెయ్యి పెన్ను పట్టిన చెయ్యి లోకానికి సమ న్యాయం చేసిన చేయి**

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** మేడారం జాతర విజయవంతమైనందుకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేక సీతక్క పై విమర్శలు, కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని చిటమట రఘు అన్నారు.మండల కేంద్రంలో సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కులు చెల్లించడానికి కోట్లాదిమంది భక్తులు వివిధ రాష్ట్రాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన సందర్భాలు ఈ 2026 జాతరలో ఉన్నాయి . కందంతరాలు దాటిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఖ్యాతి మేడారం జాతర అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంత్రి సీతక్క కి వస్తున్న మంచి పేరును తట్టుకోలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకనే మంత్రి సీతక్క ని విమర్శిస్తున్నారని అన్నారు.మేడారం జాతరకు లక్షలాది వెహికల్స్ వచ్చినాయని వెహికల్స్ రోడ్డు మీద జామ్ అయితే దానికి కారణం ప్రభుత్వమని అధికారులని మంత్రి సీతక్క ని విమర్శించడం సరికాదని అదే విధంగా ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్ జామ్ వల్ల సరైన సమయంలో ఆర్టిసి బస్టాండ్ కి రాకపోవడంతో కొంతమంది భక్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క అధికారులందరినీ సమన్వయపరచి భక్తులకు ఏ లోటు లేకుండా చేశారని అన్నారు దానిని కూడా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వేరే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అన్నారు. ఇది బీఆర్ఎస్ నాయకులకు సరైనది కాదని ప్రజలు మేడారం వచ్చే భక్తులు అంత గ్రహిస్తున్నారని అన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి మీ పరువు తీసుకోవద్దని అన్నారు.




# విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ**

**చెన్నారావుపేట మండలంలం పాఠశాలలు, కాంప్లెక్స్ సమావేశం ఆకస్మిక తనిఖీ**



**చెన్నారావుపేట ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి, వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఏ ఎం ఓ) ఉండ్రాతి సుజన్ తేజ అన్నారు.సోమవారం చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట కాంప్లెక్స్ పరిధిలో జరుగుతున్న ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన బొజెర్వు ప్రాథమికోన్నత పాఠశాల, పాపయ్యపేట ప్రాథమిక పాఠశాల, నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ఏఎంఓ మాట్లాడుతూ...ఎఫ్.ఎల్.ఎస్ సర్వే ఫిబ్రవరి 26న ఎస్.సి.ఈ.ఆర్.టి. నిర్వహించనున్న 3వ తరగతి ఎఫ్.ఎల్.ఎస్.స్టడీ సర్వేకు విద్యార్థులను సంసిద్ధం చేయాలి. దీనికి సంబంధించి మాక్ పరీక్షలను విధిగా నిర్వహించాలి,పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి, వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేలా ప్రోత్సహించాలి అని విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలి అని అన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు కాంప్లెక్స్ సమావేశాలకు విధిగా హాజరై, అక్కడ చర్చించే అంశాలను బోధనలో సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సి.హెచ్.నాగేశ్వర రావు, మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ, పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి ప్రభాకరరావు, రిసోర్స్ పర్సన్ లు బానోతు వెంకన్న, రవి, ఉపాధ్యాయులు నాగుల శ్రీనివాస్, రవీందర్, పూజారి సురేందర్, పత్తి నర్సింహారెడ్డి, కట్టస్వామి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఉమాదేవి, స్వామి, మాధవి, పద్మ, ఈర్య, రమేష్, రాజు, ఆంజనేయులు, రామాచారి మరియు సీఆర్పీలు బాలు, సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# వంద రోజులు పని కల్పించాల్సిందే ప్రాధాన్యత పనులకు అవకాశం

**నిర్దేశిత లక్ష్యాలని సాధించాలి- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల పురోగతి పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పీడీ హౌసింగ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీవో, ఏపిఓ లతో సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యా లను చేరుకోవాలని సూచించారు. ఉపాధి పనుల కల్పనలో భాగం గా ఎక్కువ అవసరం గల పనులను గుర్తించి వాటి పైన దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీఓ లు టీఏ క్లస్టర్ ల వారీగా మీటింగ్ పెట్టుకొని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్స్ భాగస్వామ్యం చేయాలన్నారు. రైతుల బీడు పొలాల అభివృద్ధి పనులు, పొలాలకు వెళ్లే బాటలు, చెరువులు ,కుంటలలో పూడికతీత, కందకాలు తవ్వడం వంటి పనులను ఉపాధి హామీ పథకం లో చేర్చి ప్రతి గ్రామానికి 75 మందికి తగ్గకుండ కూలీల తో పనిచేయించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లల్లో టాయిలెట్స్ నిర్మాణాలు కావాలని, కమ్యూనిటీ సోక్ పిట్స్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ లక్ష్యాలను సాధించాలన్నారు. మన జిల్లా మన నీరు 2.0 లో భాగంగా తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి వాటిని జే.ఎస్.జె.బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబందించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వచ్చే వేసవికి తాగు నీటి ఎద్దడి రాకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఈఈ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పీడీ వసంత, అదనపు డిఆర్డిఏ లు నూరుద్దీన్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరి మృతి, నలుగురికి తీవ్ర గాయాలు**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** మేడారం వనదేవతలను దర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆత్మకూర్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలానికి చెందిన బోడ శేఖర్, బుర్ర శివ, దైత అనిల్, యామనగంటి వెంకన్న, జిల్లా ప్రవీణ్ తో పాటు మరికొంత మంది కలిసి ఆదివారం మేడారం జాతరకు వెళ్లారు. వనదేవతలను దర్శించుకుని ఈ రోజు (సోమవారం) ఇంటికి వస్తుండగా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద ఆగి ఉన్న టిప్పర్ ను బలంగా ఢీకొట్టారు. దీంతో ట్రాలీ డ్రైవర్ పక్కన కూర్చున్న బోడ శేఖర్(28) అక్కడికక్కడే మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. 108లో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్, ఎస్సై తిరుపతి తెలిపారు.

# రేపు సిఎం కప్ మండల స్థాయి పోటీలు

**మహాముత్తారం,ఫిబ్రవరి 2. ప్రజాజ్యోతి:** సిఎం కప్ 2లో భాగంగా మండల స్థాయి సిఎం కప్ పోటీలు రేపు జెడ్పీ హై స్కూల్ మహాముత్తారం నందు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. క్లస్టర్ స్థాయి నుంచి గెలిచిన విజేతలకు కబడ్డీ,వాలీబాల్, కోకో తదితర క్రీడలను పి.డి.ల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలను జిల్లా స్థాయి కి పంపడం జరుగుతుంది. కావున పాల్గొనే క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తి తో ఆడి ఈ పోటీలు విజయవంతం చేయాలని ఎం.పి.డి.ఓ నిశాంత్, తహసీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి కోరారు.

# కేటిఆర్ నీ దురహంకారం తగ్గించుకో

**- మేడారం జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం**

**- మీడియా సమావేశంలో ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** కేటిఆర్ నీ దురహంకారం తగ్గించుకోవాలని,మేడారం జాతర ప్రతిష్టను దెబ్బ తీయాలనే కుట్రలు సహించమని ప్రతిపక్షాలపై మంత్రి సీతక్క నిప్పులు చెరిగారు.ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతర ప్రతిష్టను దెబ్బతీసేలా కావాలనే కొంతమంది రాజకీయ పార్టీలు,కొన్ని మీడియా సంస్థలు,కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలకు పాల్పడు తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం జాతరనిర్వహణలో భాగంగా వారం రోజులపాటు తాము 24 గంటలు అక్కడే ఉండి పనిచేశామని,కోట్లాది మంది భక్తులు సుఖశాంతు లతో దర్శనం చేసుకున్నారని తెలిపారు.జాతరను సక్సెస్ చేయడంలో సహకరించిన ములుగు జిల్లా మీడియా సోదరులకు,అధికారులు, పోలీసులు,పారిశుద్ధ్య సిబ్బందికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.గుడి నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచేఆదివాసీ విశ్వాసాలకు వ్యతిరేకమని తప్పుడు ప్రచారాలు సాగుతున్నాయని పేర్కొన్నారు.గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదం,ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దుర దృష్టకరమని అన్నారు. శుక్రవారం సాయంత్రం విఐపి వాహనాలు భారీగా రావడంతో కొంతసేపు ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని,అది బస్సులు లేకపోవడం వల్ల కాదని తెలిపారు.గత జాతరలతో పోలిస్తే ఈసారి ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని పేర్కొన్నారు.కొంతమంది విఐపిలు వందలాదిమందితో అనేక వాహనాలతో రావడం వల్లే ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.వ్యక్తి గత భూముల్లో జరిగిన చిన్న వ్యాపారాలను కూడా దందాలుగా చిత్రీకరించడం కుట్రపూరితమని మండి పడ్డారు.ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమాలు చేస్తే తామే బాధ్యత వహిస్తామని స్పష్టం చేశారు.జాతరలో ప్రమాదాలు జరుగుతాయని, ప్రాణనష్టం జరుగుతుందని యూట్యూబ్‌లు,కొన్ని టీవీ ఛానళ్లలో చేసిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని అన్నారు.ఈసారి మాస్‌తో పాటు క్లాస్,సూపర్ క్లాస్ భక్తులు కూడా పెద్ద ఎత్తున రావడం కొందరు జీర్ణించు కోలేక నెగెటివ్ నరేటివ్‌ను సృష్టించారని విమర్శించారు. రాజకీయాలపై మాట్లాడితే మాట్లాడొచ్చుగానీ,జాతరను,దేవతలను కించపరచడం సహించబోమన్నారు.జాతరలో 13వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు ములుగు జిల్లా యంత్రాంగం మేడారం లో సేవలందించిందన్నారు.తాగునీటిట్యాంకులు,చలివేంద్రాలు,టాయిలెట్లు, షెడ్లు, తల్లులు,పిల్లల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని వివరించారు.చిన్నచిన్న లోపాలు ఉంటే భవిష్యత్తులో సరిదిద్దుకుంటామని తెలిపారు.సమ్మక్క– సారలమ్మలు అన్ని కులాలు, అన్ని మతాలు నమ్మే ప్రకృతి దేవతలని,వారి కీర్తిని తగ్గించే కుట్రలను తక్షణమే మానుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ బాధ్యతని స్పష్టం చేశారు.

# చిన్న, మధ్యతరహా వ్యాపారాల కోసం నూతన ఆవిష్కరణ

- భారత్‌లో తొలి వాయిస్ ఆధారిత బిల్లింగ్ అండ్ అకౌంటింగ్ ఏఐ ఏజెంట్
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 'పిల్లో ఏఐ ' ఆవిష్కరణ
- వాయిస్ కమాండ్ ద్వారా మొదటి ఇన్వాయిస్‌ను రూపొందించిన ముఖ్యమంత్రి



**వరంగల్, ఫిబ్రవరి02(ప్రజాజ్యోతి):**
చిన్న మరియు మధ్యతరహా వ్యాపార యజమానులకు శక్తినిచ్చే తదుపరి తరం వాయిస్ ఆధారిత బిల్లింగ్ మరియు అకౌంటింగ్ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఏజెంట్ 'పిల్లో ఏఐ' ను ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు సోమవారం ఏపీ సచివాలయంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ చారిత్రక ఆవిష్కరణ, స్థానిక వ్యాపారులు మరియు చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు అత్యాధునిక కృత్రిమ మేధస్సు పరిష్కారాలను చేరువ చేసే దిశగా ఒక కీలక ముందడుగుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఎస్ విజయానంద్, మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు, ముత్తవరపు సురేష్, రామ్ మోహన్, పిల్లో ఏఐ సహ-వ్యవస్థాపకుడు, అలాగే పిల్లో ఏఐ పెట్టుబడిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు మాట్లాడుతూ పిల్లో ఏఐ ద్వారా వ్యాపార యజమానులు తమ స్వంత మాతృభాషలో మాట్లాడటం ద్వారా బిల్లులు తయారు చేయడం, లావాదేవీలు నమోదు చేయడం, నివేదికలు పొందడం మరియు ఖాతాలను నిర్వహించడం చేయగలరని తెలిపారు. అకౌంటింగ్‌పై ప్రత్యేక పరిజ్ఞానం లేకుండా లేదా క్లిష్టమైన సాఫ్ట్‌వేర్ అవసరం లేకుండా రూపొందించబడిన ఈ యాప్, సమయం ఆదా చేయడంతో పాటు శ్రమను తగ్గించేందుకు ఉద్దేశించబడింది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ,"పిల్లో ఏఐ రోజువారీ వ్యాపార ప్రక్రియలను సులభతరం చేయడంలో సాంకేతికత ఎలా ఉపయోగపడుతుందో చూపించే ఉత్తమ ఉదాహరణ. ఇలాంటి సాధనాలు చిన్న వ్యాపారాలు తమ ఆర్థిక వ్యవహారాలను సులభంగా నిర్వహించేందుకు, పారదర్శకతను పెంచేందుకు మరియు డిజిటల్ వృద్ధి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఆంధ్రప్రదేశ్ దృష్టిని బలపరచేందుకు తోడ్పడతాయి," అని అన్నారు.కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా పిల్లో ఏఐ లో మొదటి ఇన్వాయిస్‌ను వాయిస్ కమాండ్ ద్వారా రూపొందించి, సహజ భాషలో సంభాషణలు ఎలా తక్షణమే వాస్తవ వ్యాపార చర్యలుగా మారుతాయో ప్రదర్శించారు. పిల్లో ఏఐ వ్యవస్థాపకుడు, సాయి ప్రణీత్ జి మాట్లాడుతూ,"చిన్న వ్యాపారాల్లో బిల్లింగ్ మరియు అకౌంటింగ్ పట్ల ఉన్న భయం మరియు క్లిష్టతను తొలగించడమే పిల్లో ఏఐ లక్ష్యం. ఏఐ మరియు ఇంటరాక్టివ్ సంభాషణల ద్వారా ప్రతి వ్యాపారి ధైర్యంగా తమ వ్యాపారాన్ని నిర్వహించి వేగంగా ఎదగాలనుకుంటున్నాం. ఇదే ఆంధ్రప్రదేశ్ మరియు భారతదేశం డిజిటల్‌గా శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా మారే ప్రయాణానికి మా వంతు సహకారం," అని తెలిపారు. పిల్లో ఏఐ సహ-వ్యవస్థాపకుడు, రామ్ మోహన్ లోచర్ల మాట్లాడుతూ,"ఇప్పటికీ లక్షలాది చిన్న వ్యాపార యజమానులు ఖరీదైనవి, క్లిష్టమైనవి మరియు భయపెట్టే విధంగా ఉన్న సిస్టమ్‌ల కారణంగా మానవీయ లెక్కలపై ఆధారపడుతున్నారు. పిల్లో ఏఐ దీన్ని పూర్తిగా మార్చేందుకు రూపొందించబడింది. స్క్రీన్‌లు, పేపర్‌వర్క్ లేదా మధ్యవర్తుల అవసరం లేకుండా, కేవలం వాయిస్ సంభాషణలతో వ్యాపార ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే అవకాశం ఇస్తుంది," అన్నారు.క్లిష్టతకు బదులు సంభాషణను తీసుకువస్తూ, పిల్లో ఏఐ పేపర్‌వర్క్ కాకుండా వాయిస్ ఆధారంగా నడిచే వ్యాపారాల భవిష్యత్తుకు పునాది వేస్తోంది. విస్తృత స్థాయిలో, సమగ్రతతో రూపొందించబడిన ఈ ప్లాట్‌ఫారమ్, భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది పారిశ్రామికవేత్తలు శక్తినివ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

# కాళేశ్వరం--అన్నారం మీదుగా చెన్నూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలి



**. కాళేశ్వరం ఫిబ్రవరి:2(ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నుంచి పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, అన్నారం మీదుగా చెన్నూరుకు ప్రతిరోజూ మూడు ట్రిప్పుల ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు.ఈ మేరకు వారు మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలతను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం అత్యంత అవసరమైందని, విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత సానుకూలంగా స్పందిస్తూ, విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలుగుల సర్పంచి విజయలక్ష్మి, మద్దులపల్లి సర్పంచి సరిత, చంద్రుపల్లి సర్పంచి గురుసింగ బాపు, అన్నారం సర్పంచి ప్రభాకర్ పాల్గొన్నారు.

# కోట గుళ్ళు శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ

**ఆలయ పోషకులకు కళ్యాణ పత్రిక అందజేత**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి01:**
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 15 ఆదివారం నుండి, 17 మంగళవారం , వరకు మూడు రోజులపాటు నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ జరిగింది. సోమవారం ఆలయ పోషకులు లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలిత దేవి దంపతులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులకు కళ్యాణ పత్రికను కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అలయ అ ం ్ చ క ్ ం ల ం బూరుగుపల్లి మరం గంగాధర్, జూలపల్లి నాగరాజు లు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పోషకులకు ఆశీర్వచనాలు అందజేశారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**చెన్నారావుపేట ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):**
ముఖ్యమంత్రి కప్ (సీఎం కప్) రెండవ ఎడిషన్ మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 3వ తేదీన చెన్నారావుపేటలో ప్రారంభం కానున్నాయి. స్థానిక సిద్ధార్థ హై స్కూల్ వేదికగా ఈ పోటీలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో వెంకట శివానంద్, మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ బి.సరళ ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ,ఖో-ఖో,వాలీబాల్ మరియు రన్నింగ్ (పరుగు పందాలు) పాల్గొనేవారు మండలంలోని ఐదు క్లస్టర్ల జల్లి, ఉప్పరపల్లి, చెన్నారావుపేట, పాపయ్యపేట, అమీనాబాద్ పరిధిలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న క్రీడాకారులు మాత్రమే అర్హులు అని అన్నారు.క్రీడాకారులు ఉదయం 9 గంటలకు సిద్ధార్థ హై స్కూల్ ప్రాంగణంలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.మండలంలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సకాలంలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి వైపు ప్రజల చూపు

**-రావు పద్మ మున్సిపల్ ఎన్నికల ప్రబారి**

**-మున్సిపాలిటీలో బీజేపీ గెలుపు దిశగా కీలక అడుగులు**

**-డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**




**నర్సంపేట ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) :**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 30మంది బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బి ఫార్మ్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు అధికారికంగా విడుదల బీఫాములను భారతీయ జనతా పార్టీ నర్సంపేట కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల ప్రబారి రావు పద్మ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,కాంటెస్ట్ అభ్యర్థి కంభం పార్టి పుల్లారావు చేత 30 మంది అభ్యర్థులకు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీపై బీజేపీ పట్టు మరింత బలపడుతుందన్న విశ్వాసం వ్యక్తమైంది.30 కి 30 వార్డులలో పోటీకి సిద్ధమైన బిజెపి అభ్యర్థులుఅనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుండగా,కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అర్థం కాక అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆశలు,ఆకాంక్షలు భారతీయ జనతా పార్టీ (బిజెపి) వైపే కేంద్రీకృతమవుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజా సమస్యలపై స్పష్టమైన దృక్పథం,అభివృద్ధి కేంద్రంగా పాలన,అవినీతికి తావులేని విధానాలతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటోంది.ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు,పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు,భద్రత వంటి అంశాలపై బిజెపి ఇచ్చిన హామీలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.ఇప్పటివరకు అధికారంలో ఉన్న పార్టీల పనితీరుపై నిరాశ చెందిన ప్రజలు, ఒక నమ్మదగిన ప్రత్యామ్నాయంగా బిజెపిని చూస్తున్నారు. పట్టణాల అభివృద్ధికి కొత్త దిశ చూపగల శక్తి బిజెపికే ఉందన్న నమ్మకం ప్రజల్లో బలపడుతోంది.మొత్తంగా చూస్తే, ఈ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలకు కీలక మలుపుగా మారనున్నాయని, ప్రజలు ఈసారి బిజెపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారుఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుల గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనువుల అంబేద్కర్ 30 వార్డులో పోటీ చేసే అభ్యర్థులు, బిజెపి సీనియర్ నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# 12 అవార్డులు సొంతం చేసుకున్న ములుగు లయన్స్ క్లబ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ రెండవ రీజనల్ ప్రాంతీయ మహాసభ నిత్య బంకెట్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొసీడింగ్ ఆఫీసర్ గా రీజినల్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎం. పద్మజా దేవి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగామధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి పాల్గొని మాట్లాడారు. 320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రారంభించారు. రీజనల్ మీట్ కార్యక్రమంలో మూడు జోన్లలోని 10 క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులతోపాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలర్ ఫుల్ గా బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా వారి యొక్క సేవా కార్యక్రమాలను వివరించారు. రీజినల్ మీట్ లో ములుగు లైన్స్ క్లబ్ కు బెస్ట్ అధ్యక్షుడిగా లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బెస్ట్ కార్యదర్శిగా లయన్ చుంచు రమేష్, బెస్ట్ కోశాధికారిగా లయన్ ఆడెపు రాజులకు 12 అవార్డులు అందజేశారు. వీటితోపాటు ములుగు లయన్స్ క్లబ్ చేసిన కార్యక్రమాలకు తొమ్మిది అవార్డులు వరించాయి. ఫస్ట్ బెస్ట్ మెంబర్షిప్ గ్రోత్, బెస్ట్ క్యాలెండర్ ఈవెంట్స్, బెస్ట్ చైల్డ్ హుడ్ క్యాన్సల్, బెస్ట్ అవేర్నెస్, బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీ, బెస్ట్




ఎన్విరాన్మెంట్, ఫస్ట్ బెస్ట్ స్క్రబ్ బుక్, బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్, ఫస్ట్ రీచ్ అవార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ అధ్యక్షుడు దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ములుగు లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో అవార్డులు ఈరోజు వరించాయని, ఇక ముందు కూడా మేము మరింత బాధ్యతగా సేవా కార్యక్రమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పన్ను బకాయిల వసూళ్ల పై దృష్టి సారించండి

**- బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్- టి పి బి ఓ లు చైన్ మెన్ లకు బిల్డ్ నౌ లో శిక్షణ ఇవ్వాలి**

**- ప్రతి రోజు రూ.50 లక్షల పన్ను వసూళ్లు చేపట్టాలి**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):**
నగర పరిధి లోని పన్ను బకాయిల వసూళ్ల పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమ అనంతరం వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు బిల్డ్ నౌ లో చైన్ మెన్ లతో పాటు నూతనంగా బాధ్యతలు చేపట్టిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లకు శిక్షణ ఇవ్వాలని, ఇంజనీరింగ్ అధికారులు గ్రీవెన్స్ లో వచ్చిన నల్లా లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను వారం లోగా క్లియర్ చేయాలని, నల్లా పన్నుల పెండింగ్ బిల్లులు వసూలు చేసే క్రమంలో భాగంగా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి చెల్లించేలా ప్రోత్సహించాలని, రెవిన్యూ సిబ్బంది ప్రతి రోజు కనీసం రూ.50 లక్షలు వసూళ్ళ చేపట్టాలని, శని, ఆది వారాలలో కూడా క్షేత్ర స్థాయిలో పన్నులను సేకరించాలన్నారు. రాబోవు రెండు మాసాలు సెలవులు లేకుండా వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. నగర పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సిన పన్ను బకాయిలను వసూలు చేసేలా డిప్యూటీ కమిషనర్ లు ప్రత్యేక దృష్టి సారించాలని ఇందు కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి పన్ను వసూళ్ళ చేయాలని, నగరంలో ఉన్న సెల్ టవర్ ల బకాయిలు రూ. 6 కోట్ల 50 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయని అట్టి వసూళ్లను సంబంధిత ఏజెన్సీ లనుండి వసూలు చేయాలని, రాబోవు 2 నెలల పన్ను వసూళ్లను చేపట్టడానికి వీలుగా ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి వసూళ్ల చేపట్టేలా చూడాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల తీరు ఆశాజనకం గా లేదని అట్టి వసూళ్ల పై దృష్టి సారించాలని, 25 శాతం పెనాల్టీ మాఫీ ప్రక్రియను వేగవంతంగా చేపట్టి వాటి బకాయిలు చెల్లించేలా చూడాలని అన్నారు. ఆర్ ఐ లు రూ.50 వేలకు పైబడి బకాయిలు ఉన్న వారి జాబితాను తయారు చేసుకొని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వసూలు చేపట్టాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ ఐ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ మ్యాపింగ్ లో వేగం పెంచాలి - అదనపు కలెక్టర్ బెన్షాలోమ్



**కొడకండ్ల, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) :**
జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్ సోమవారం కొడకండ్ల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ సవరణ సర్వే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం లో భాగంగా ఫాం 6 , ఫాం 7, ఫాం 08 సంబంధించిన దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు. ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు. ల్యాండ్ రి సర్వే లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా రామవరం, నర్సింగాపురం గ్రామాలు ఎంపికైనందున ల్యాండ్ సర్వే పై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ రికార్డ్స్ ఏడి, తహసిల్దార్ కోలా చంద్రమోహన్, ఆర్ ఐ, డిఐ, మండల సర్వేయర్, సూపర్వైజర్స్, బిఎల్వోలు, అటెండర్ పాల్గొన్నారు.

# చెక్ పోస్టులను పరిశీలించిన

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 2.**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన రెండు చెక్‌పోస్టులు కుందుర్ పల్లి మరియు బాంబులగడ్డ చెక్ పోస్ట్ ను మరియు పోలింగ్ స్టేషన్లను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ ను, జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద అమలులో ఉన్న కట్టుదిట్టమైన బందోబస్తు, వాహనాల తనిఖీలు, భద్రతా చర్యలను పరిశీలించారు. అలాగే పోలింగ్ బూత్‌ల వద్ద చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించి, శాంతిభద్రతలకు భంగం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

# పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి

**జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) :**
పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పక్కా కార్యాచరణ పెట్టుకొని బాగా ప్రిపేర్ అవ్వాలని, మంచి మార్కులు సాధించి జిల్లాకు పేరు తేవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ లోని బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు వారి ప్రిపరేషన్ ఎలా జరుగుతుందని, ఇప్పటివరకు జరిగిన పరీక్షలలో ఎలా మార్కులు వచ్చాయాని, ఏ ఏ సబ్జెక్ట్ లను ఎంత వరకు చదవడం పూర్తి చేశారు తదితర వివరాలని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండి అస్సలు సమయాన్ని వృధా చెయ్యొద్దని ప్రతీ సబ్జెక్ట్ పైన పట్టు సాధించి మంచి మార్కులు తెచ్చుకొని జిల్లా కి మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కిచెన్ గది లోకి వెళ్లి వంట సరుకులను, కూరగాయలని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఎలా ఉంది భోజనం అని, మెనూ ప్రకారం వండుతున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఘనపూర్ ఆర్డివో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.



## 21వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**పరకాల, ఫిబ్రవరి 02, (ప్రజాజ్యోతి)**
పరకాల మున్సిపాలిటీ 21వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదమల్ల రమేష్ గెలుపును లక్ష్యంగా చేసుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, ఎండి జాఫర్ రిజ్వి, వార్డు అధ్యక్షులు సుదమల్ల రమేష్, దేవు రమేష్, జీడిమెట్ల మహేందర్, రాములు, న్యాతాని భాస్కర్, సుదమల్ల కిషోర్, చైతన్య, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02,(ప్రజా జ్యోతి):**
బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ కమిషనరేట్‌లో వివిధ విభాగాల్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వేణుగోపాల్ రెడ్డి, రాజేందర్, పర్వీన్ లు సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేస్తూ బాధితులకు న్యాయం చేయాలని సీపీ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన జాల రవీందర్ రెడ్డి

**పరకాల, ఫిబ్రవరి 02, (ప్రజా జ్యోతి):**



పరకాల మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాల రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పరకాల మున్సిపాలిటీ సమన్వయకర్త, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిపెల్లి వాసుదేవ రెడ్డి సమక్షంలో జాల రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలతో విసుగెత్తిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. జాల రవీందర్ రెడ్డి చేరికతో 14వ వార్డులో బిఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం


**- ఉద్యోగం రావడంలేదని మనస్థాపంతో ఇంటి నుండి వెళ్లిన వైనం**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** ఉద్యోగం రాలేదని మనస్థాపం చెందిన ఓ యువకుడు ఇంటి నుండి చెప్పా పెట్టకుండా వెళ్లిన ఘటన నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. వివరాలలోకెళితే నగరంలోని 40వ డివిజన్ పరిధి ఉర్సు సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన ఆవునూరి రాకేష్ (28) రెండు సంవత్సరాల క్రితం బిటెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తూ ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇదిలా ఉండగా గత రెండు, మూడు నెలలుగా మనోవేదన చెందుతూ ఆందోళనతో ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో లెటర్ రాసిపెట్టి తన మొబైల్ ఫోన్ ను ఇంటి దగ్గరే పెట్టి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. విషయం తెలిసిన తల్లిదండ్రులు రాకేష్ స్నేహితులు బంధువులు తెలిసిన వాళ్ళ వద్ద ఆచూకీ కోసం ప్రయత్నం చేశారు. ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో యువకుడి తండ్రి ఆవునూరి రమేష్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తన అబ్బాయి ఆచూకీ తెలిసిన వాళ్లు 9393059714 ఫోన్ నెంబర్ లో సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశాడు.

## జోరుగా సాగుతున్న వేణుగోపాల మూర్తి ప్రచారం





**పరకాల, ఫిబ్రవరి 02, (ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కందుకూరి వేణుగోపాల మూర్తి ప్రచారం జోరుగా కొనసాగుతోంది. సోమవారం ఆయన వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రజలతో నేరుగా మమేకమై ఆశీర్వాదాలు కోరారు. ఈ సందర్భంగా వేణుగోపాల మూర్తి మాట్లాడుతూ, 15వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారం చూపిస్తాను" అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్వర్ణకార సంఘ జిల్లా, పరకాల పట్టణ, మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కందుకూరి వేణుగోపాల మూర్తికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే పరకాల మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, స్వర్ణకార సంఘ నాయకులు తదితరులు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. 15వ వార్డులో బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో అపూర్వ స్పందన కనిపిస్తోందని, గెలుపు ఖాయమనే నమ్మకంతో కార్యకర్తలు ప్రచారంలో పాల్గొంటున్నారు.

## 15వ వార్డులో బిజెపి ప్రచారం





**పరకాల, ఫిబ్రవరి 02, (ప్రజాజ్యోతి):**
పరకాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉద్ధృతంగా కొనసాగుతోంది. సోమవారం 15వ వార్డులో బిజెపి ప్రచారం జోరుగా సాగింది.

బిజెపి 15వ వార్డు అభ్యర్థి కుక్కల విజయ్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని మహిళలకు బొట్టు పెడుతూ బిజెపి అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. అభ్యర్థి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, బిజెపి హయాంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వార్డులో బిజెపికి పెరుగుతున్న ఆదరణ స్పష్టంగా కనిపిస్తోందని, ఈ ఎన్నికల్లో 15వ వార్డులో గెలుపు బిజెపిదేనని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## డీఏఓ ఆకస్మిక తనిఖీ

**శంకరపట్నం, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మహాలక్ష్మి ఫర్టిలైజర్ షాప్‌లో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-పాస్ మిషన్ ద్వారానే రైతులకు అవసరమైన ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. నియమాలు పాటిస్తూ ఎరువుల విక్రయాలు జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డీలర్లను ఆదేశించారు.

# సర్పంచ్ సనత్ చొరవతో అంగన్వాడీకి పునర్నిర్మాణం

**రూ.1.80 లక్షలతో పాత స్కూల్ భవనానికి రిపేర్లు**

**జంగిలి రత్నాకర్ ఉదారత**





**పరకాల, ఫిబ్రవరి 02, (ప్రజాజ్యోతి):**
పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం అందుబాటులోకి వచ్చింది. గ్రామంలో శిథిలావస్థకు చేరిన పురాతన స్కూల్ భవనాన్ని అంగన్వాడీ కేంద్రంగా వినియోగించేందుకు సుమారు రూ.1.80 లక్షల వ్యయంతో పూర్తిగా రిపేర్ చేసి అందజేశారు. ఈ పనులు గ్రామ సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్ చొరవతో గ్రామానికి చెందిన దాత, రైల్వే కాంట్రాక్టర్ జంగిలి రత్నాకర్ ఆర్థిక సహకారం అందించారు. అంగన్వాడీ చిన్నారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వసతులు కల్పించినందుకు సర్పంచ్ సనత్ కుమార్ పటేల్ దాత జంగిలి రత్నాకర్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి కమల్, జె. దేవేందర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్‌ఎం, గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ సూపర్‌వైజర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ముందు కేసీఆర్ దేవుడా..?

**భయం ఉంటేనే రాస్తారోకోలు ర్యాలీలు**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి తీవ్ర విమర్శలు**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)**
సీట్ విచారణలో భాగంగా ఆదివారం రోజున అధికారులు విచారణకు పిలువగా తప్పు చేయనప్పుడు భయమెందుకు అని వారి అనుచరులు రాస్తారోకోలు బైకు ర్యాలీలు చేయడమేంటని అన్నారు. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కెసిఆర్ ఏమైనా దైవంశ సంభూతుడ మానవాతీతుడా మహాత్ముడా అని అన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను చట్టాలకు అతీతుడా గా చూపించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమాల్లు రంజిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. సిబుసోరెన్ జయలలిత లాలు ప్రసాద్ యాదవ్ యడ్యూ రప్ప వంటి దేశంలోని ప్రముఖ నాయకులే తప్పులకు జైళ్లకు వెళ్లినప్పుడు దుర్మార్గపు పనులు చేసిన ముఠాకు నాయకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ ను విచారణకు పిలిస్తే ఎందుకు భయపడుతున్నారని ఆయన నిలదీశారు. కెసిఆర్ తప్పు చేయలేదని అనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు బైక్ ర్యాలీలు పెట్టి ప్రజలను రోడ్డెక్కించడం ఎందుకని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విభజన అనంతరం కెసిఆర్ ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని వేలకోట్ల అప్పులు చేసి రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని రంజిత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు ఆ అప్పుల భారం మోస్తూ ప్రజలకు పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ప్రజలకు సంక్షేమ పథకాలు విద్య వైద్య రంగాలకు నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుంటే అభివృద్ధిని జీర్ణించుకోలేని కెసిఆర్ ఆయన అనుచరులు ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. విచారణ ఎదుర్కొనే ధైర్యం లేకనే ప్రజలను రెచ్చగొట్టే రాజకీయ గ్రామాలు చేస్తున్నారని విమర్శించారు.

కెసిఆర్ పై ఉన్న ఆర్థిక అక్రమాలు అవినీతి ఆరోపణలపై సిబిఐ ఈడి సహా కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. నిజాలు బయటపడితే కెసిఆర్ పాలనలో జరిగిన దోపిడీ ప్రజల ముందు బయటపడుతుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం అన్నింటిని గమనిస్తోందని రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు మరోసారి రాజకీయ బుద్ధి చెప్పడం ఖాయమని జోస్యం చెప్పారు. చట్టాన్ని తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా చివరికి న్యాయం గెలుస్తుందని కేసీఆర్ అయినా సరే చట్టం ముందు తలవంచక తప్పదని వీరమల్లు రంజీత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరిన బీసీ ఉద్యమ నేత శ్రీధర్ రాజు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2( ప్రజాజ్యోతి):**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశి పెద్ది శ్రీధర్ రాజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. సోమవారం కరీంనగర్‌లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జోజి రెడ్డి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా బీసీ వర్గాల సంక్షేమానికి శ్రీధర్ రాజు చేసిన సేవలను ప్రశంసిస్తూ, పార్టీలో ఆయనకు తగిన స్థానం కల్పిస్తామని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 63వ డివిజన్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా శ్రీధర్ రాజును ప్రకటించారు.




# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారి**



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరిరెండు (ప్రజా జ్యోతి):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో కలిక్కోట రామ్మోహన చారి . సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో సీఎం కప్పు మండల స్థాయి. పోటీలను .ఆయన సోమవారం రోజున ప్రారంభించారు కోకో .కాబట్టి. క్రీడా పోటీల్లో గెలుపొందిన. విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు... ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్ .పాఠశాల ప్రధానోపాధ్యాయులు .సునీత. ఉపాధ్యాయులు కుమారు. ప్రశాంత్ రెడ్డి. దుర్గాప్రసా దు. సెక్రటరీ ప్రసాద్ ఉపాధ్యాయ బృందం .క్రీడాకారులు. తదితరు.లు పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థులకు బీ-ఫారంల అందజేత



**జమ్మికుంట, ఫిబ్రవరి02 (ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున బరిలో ఉన్న ఇద్దరి అభ్యర్థులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన ఇంచార్జ్ ఆర్‌కే సాగర్ ఆదేశాల మేరకు పార్టీ బీ-ఫారం లనుహుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్,దేవి శ్రీనివాస్.. గట్టు నారాయణ చేతుల మీదుగా అందజేశారు..ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు తమదైన మార్కు చూపి ప్రజల మద్దతుతో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.. రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 2 ,ప్రజా జ్యోతి..**
జగిత్యాల కాంగ్రెస్ టికెట్ల వివాదం క్రమంగా ముదురుతోంది ,మున్సిపల్ ఎన్నికలవేళ కాంగ్రెస్ టికెట్లపై అసంతృప్తి తారస్థాయికి చేరింది, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటి వద్ద ఓ కార్యకర్త ఆత్మహత్యకు ప్రయత్నించడం సంచలనంగా మారింది, మాజీమంత్రి అనుచరుడు, 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్ ఆశించిన బోల్లి శేఖర్ అనే కార్యకర్త డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించడం జగిత్యాల కాంగ్రెస్లో ఒక్కసారిగా కలకలం రేపింది, సంజయ్ కుమార్ వర్గానికి టికెట్లు కేటాయింపులు జరుగుతాయన్న ప్రచారంతో మన స్థానికి చెంది ,టికెట్ రాదని భావించి ,డీజల్ పోసుకున్నారని పలువురు కార్యకర్తలు తెలిపారు, అక్కడే ఉన్న నాయకులు అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది,

